నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.com
http://nirbhayavaartha.com

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న "నిర్భయవార్త" తెలుగు దినపత్రికకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన, అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్‌సీ ఇంచార్జ్‌లు మండలాల వారిగా విలేకరులు కావలెను.
సంప్రదించండి
సెల్ : 7799013939

సంపుటి :12 సంచిక :269 రంగారెడ్డి | శనివారం 17 జనవరి 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00
Circulated To : ★ Hyderabad ★ Ranga Reddy ★ Nizamabad ★ Warangal ★ Mulugu ★ Shadnagar ★ Yadadri ★ Nalgonda ★ Karimnagar ★ Khammam ★ Medak ★ Sangareddy ★ Siddipet ★ Medchal ★ Jagityal ★ Vemulawada



# స్పీకర్ నిర్ణయానికి గడువు
# 2 వారాలు

**ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీం**

ఆ లోపు ముగ్గురు ఎమ్మెల్యేలను విచారించండి
4 వారాల గడువు కోరిన ప్రభుత్వం తరపు న్యాయవాది రోహిత్గీ
కుదరదన్న ధర్మాసనం

న్యూఢిల్లీ, జనవరి16 :నిర్భయవార్త ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. గత ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదు: మంత్రి సీతక్క



రాజన్న సిరిసిల్ల, జనవరి16 :నిర్భయవార్త ప్రతినిధి : కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క(వీఱఅఱర్వతీ ూవవ్ష్ఠుఎఎఖ) ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తోందని వ్యాఖ్యానించారావె. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు మంత్రి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. బీఆర్ఎస్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాం..

మేడారం సమ్మక్క – సారక్క, వేములవాడ ఆలయాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలోనే నిధులు కేటాయించారని ప్రస్తావించారు మంత్రి. సమ్మక్క – సారలమ్మ చరిత్ర, ప్రత్యేకతను శిలలపై రాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో రాజన్నను దర్శించుకుంటే నష్టం అంటూ దుష్ప్రచారాలు చేశారని అన్నారు. వేములవాడ రాజన్నను ఎంతోమంది భక్తులు తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు సీతక్క. ప్రస్తుతం.. వేములవాడకు భారీగా భక్తులు తరలివచ్చి రాజన్నకు మొక్కులు సమర్పిస్తుంటారని పేర్కొన్నారు. రాజన్నపై నమ్మకంతోనే ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని వెల్లడించారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని భక్తులు కొలుస్తుంటారని తెలిపారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను వేములవాడ రాజన్నను దర్శించుకున్నామని గుర్తుచేశారు. అలాగే, మేడారం సమ్మక్క – సారక్క అమ్మవార్ల నుంచి పాదయాత్ర ప్రారంభించామని తెలిపారు. ఏ దేవాలయాల ప్రత్యేకత వాటికి ఉంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి తుమ్మల




ఖమ్మం, జనవరి16 :నిర్భయవార్త ప్రతినిధి : రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025–2026 సీజన్‌లో మీరా ద్వారా కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో మీరా కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 మీరా నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన.

## గాలిపటంలా జీవితంలో పైకి ఎదగాలి: హరీష్ రావు



సిద్దిపేట, జనవరి16 :నిర్భయవార్త ప్రతినిధి :గాలిపటంలాగా జీవితంలో పైకి ఎదగాలని యువతకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు. గురువారం సిద్దిపేట పట్టణంలో 36వ వార్డులో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువకులతో కలిసి పతంగిని హరీష్ రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. పండుగల వేళ మనమంతా బాధ్యతగా ఉండాలన్నారు. ప్రభుత్వం నిషేధించిన ప్రాణాంతక చైనా మాంజా వాడొద్దని యువతకు స్పష్టం చేశారు. ఎవరన్నా వాడినా పోలీసులకి సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. ఇప్పటికే చైనా మాంజా వల్ల ముగ్గురు ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి పశు, పక్ష్యాదులకు ప్రాణాంతకంగా మారాయని పేర్కొన్నారు. చైనా మాంజా ఎవరైనా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వానికి ఆయన సూచించారు. కొత్త సంవత్సరంలో వచ్చే మొట్టమొదటి పండగ సంక్రాంతి అని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండగ వెనుక నమ్మకాలు, విశ్వాసాలతో పాటు సైన్స్ సైతం ఉందని వివరించారు. చలికాలంలో ఇంట్లో ఉంటే శరీరానికి సూర్యరశ్మి అందదని.. అందువల్ల పతంగి ఎగుర వేయడాన్ని చేస్తారని తెలిపారు. ఈ పండగ వేళ.. పిల్లలు, పెద్దలు అంతా బయటకు వచ్చి సాయంత్రం వరకు పతంగులు ఎగురవేయడం వల్ల శరీరానికి ఎండ తగలడం ద్వారా డి విటమిన్ అందుతుందని మాజీ మంత్రి హరీష్ రావు వివరించారు.




## అట్టహాసంగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్



హైదరాబాద్, జనవరి16 :నిర్భయవార్త ప్రతినిధి : ఆకాశంలో రంగురంగుల బెలూన్లు కనువిందు చేశాయి. హైదరాబాద్‌లో 'హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్' అట్టహాసంగా ప్రారంభమైంది. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకలను షురూ చేశారు. అనంతరం మంత్రి స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణించి సందడి చేశారు. ఆకాశ మార్గంలో సుమారు గంటన్నర సేపు 13 కిలోమీటర్లు విహరించారు. హైదరాబాద్ గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమైన హాట్ ఎయిర్ బెలూన్ అప్పాజీగూడ శివారులో దిగింది. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు ఈ హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇచ్చారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. ఈ నెల 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ కొనసాగనుంది. బెలూన్‌లో నగర అందాలు చూడాలనుకునేవారు ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకోవాలి. రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉన్నాయి.

నిర్భయవార్త
సంపాదకీయం
శనివారం 17, జనవరి 2026

## మృదుశక్తి మహిమను కోల్పోతున్నామా

ప్రపంచవ్యాప్తంగా మతాల మంచిచెడుల గురించి మాట్లాడటం ఇప్పుడు తగ్గిపోతోంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! మత భావాలను రెచ్చగొట్టి, వాటికి అనుగుణంగా జనసమీకరణలు చేసే రాజకీయాలు చాలా దేశాల్లో పెరుగుతున్నాయి. అవి ఎంతగా పెరుగుతుంటే అంతగా మతాల మంచిచెడులపై సద్విమర్శలూ, సద్వివేచనలూ తగ్గిపోతున్నాయి. మత ఆధారిత రాజకీయాల్లో ఏదో విధంగా ఎదుటి మతాలను దుమ్మెత్తిపోయటం, చిన్నబుచ్చటం, వాటిపై విద్వేషభావాలను పెంచటం, కొందరు చేసిన తప్పులకు ఆ మతాలను అనుసరించే వారందరూ బాధ్యులే అన్నట్లుగా వ్యవహరించటం సాధారణంగా కనపడుతుంది. అందుకే మతాల గొప్పలు, వారసత్వాల ఆసరాతో రాజకీయంగా బలాన్ని పెంచుకునేందుకు పావులను కదపటం వల్ల అన్నిచోట్లా బలి అవుతున్నదీ మూల్యాన్ని చెల్లిస్తున్నదీ సమిధలవుతున్నదీ సాధారణ పౌరులే. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం కనపడే చిత్రం అదే. ప్రతిరోజూ హిందువులపై దాడులు, హత్యల వార్తలు వస్తూనే ఉన్నాయి. రాజ్యాన్ని ఇస్లామీకరిస్తామనీ, చట్టాలన్నిటినీ షరియా, హాదిత్‌లకు అనుగుణంగా మార్చేస్తామనీ చెప్పే జమాత్--ఇ--ఇస్లామీ లాంటి సంస్థలు బంగ్లాదేశ్‌లో అధికారం కోసం తహతహలాడుతున్నాయి. ప్రతి రాజకీయ సంక్షోభాన్ని.. కొన్నిమెట్లు పైకెక్కేలా ఉపయోగించుకోవటంలో మతతత్వ సంస్థలు ఎప్పుడూ ముందుంటూనే ఉన్నాయి. జనాగ్రహ వెల్లువలో షేక్‌హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత మతతత్వ సంస్థల, పార్టీల రాజకీయ చురుకుదనం బాగా పెరిగింది. అచ్చమైన, స్వచ్ఛమైన ఇస్లామిక్ పాలన తీసుకొస్తామనే నినాదాలు తప్ప జనజీవితాలను గణనీయంగా మార్చే ఆర్థిక విధానాలు మతతత్వ సంస్థలకు సహజంగానే ఉండవు. వాటికి కావాల్సిందల్లా ఒక మతం ప్రజలను నిత్యం శత్రువులా పరిగణించే రాజకీయాలు మాత్రమే. అక్కడి హిందువులందరినీ భారత అనుకూలురుగా, ఏజెంట్లుగా, ఇస్లాం వ్యతిరేకులుగా ఆరోపణలూ చేస్తూ దాడులకు పాల్పడుతూ మతప్రాతిపదికన ప్రజల్లో బలాన్ని పెంచుకోవటం వాటికి అవసరం. అందుకోసం చేసే మూకదాడులూ, దేవాలయాల విధ్వంసాలూ వారి దృష్టిలో నేరచర్యలు కావు. మతంతో సంబంధంలేని పౌరహక్కులకు వాటి దృష్టిలో ఎటువంటి విలువా లేదు. మతాతీతంగా అందరికీ వర్తించే పౌరహక్కుల భావనకు ఆ సంస్థలు వ్యతిరేకం. వచ్చేనెలలో ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి మతతత్వ విద్వేషాలు మరింతగా రెచ్చగొడుతున్నారు. బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), నిన్నమొన్నటి వరకూ అధికారాన్ని చలాయించిన అవామీలీగ్ పార్టీ సమయానుకూలంగా మతతత్వ పార్టీలు, సంస్థల అండదండలను అందిపుచ్చుకున్నవే. ఈ రెండు ప్రధానపార్టీలు మతతత్వంతో అంటకాగకపోతే పరిస్థితి కాస్త భిన్నంగా ఉండేది. కానీ ఇప్పుడు దాన్ని వదులుకునే రీతిలో ఆ పార్టీల్లేవు. ప్రభుత్వానికీ, పాలనకూ ఇస్లాం విధానాలనే ఆలంబన చేసుకుంటామనీ రెండుపార్టీలూ ఎప్పుడో స్పష్టం చేశాయి. బంగ్లాదేశ్ ఏర్పడిన తొలినాళ్లలో రూపొందిన రాజ్యాంగంలో లౌకికవాదాన్ని పాలనకు మూలస్తంభంగా పేర్కొన్నారు. మతం ఆధారంగా నడిచే పార్టీలనూ నిషేధించారు. సోషలిజాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగానూ పరిగణించారు. లౌకిక, సామ్యవాద పదాలను భారత రాజ్యాంగం నుంచి తొలగించాలని డిమాండు చేసే వారికి ఈ సంగతి తెలియకపోవచ్చు. తెలిసినా అప్రియసత్యాలను ప్రస్తావించటం ఇష్టమూ ఉండకపోవచ్చు. మనకంటే ముందుగానే (1972లో) వాటిని బంగ్లాదేశ్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అధికారాన్ని పదిలం చేసుకోటానికి రాజకీయ కారణాలతో లౌకికవాదం నుంచి వైదొలగటమే బంగ్లాదేశ్‌లో ఇప్పుడు నెలకొన్న విద్వేష వాతావరణానికి ఒక ప్రధానకారణం. భారత్‌కు అనుకూలంగా వ్యవహరించినంత మాత్రాన అవామీలీగ్ లౌకికపార్టీ అయిపోదు. అవసరాన్ని బట్టి జమాత్--ఇ--ఇస్లామీతో జట్టుకట్టిన చరిత్ర ఆ పార్టీకి ఉంది. లౌకికవాదాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రంగా 1977లో మిలటరీ పాలకులు తొలగించారు. అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం, భక్తి ఉందనే పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చారు. ఇక 1988లో ఇస్లాంని రాజ్యమతంగా అధికారికంగా ప్రకటించారు. షేక్ హసీనా 1996లో తొలిసారి అధికారంలోకి వచ్చినా వాటిని తీసివేయటానికి ప్రయత్నించలేదు. 2011లో భారీ మెజారిటీతో ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన తర్వాత లౌకికవాద పదాన్ని మళ్లీ రాజ్యాంగంలో చేర్చినా రాజ్యమతంగా ఇస్లాం అనేదాన్నీ, పీఠికలో ప్రవేశపెట్టిన అల్లా పట్ల సంపూర్ణ విశ్వాసం--భక్తి లాంటి వ్యక్తీకరణలను అలాగే ఉంచేశారు. 2014 మార్చి 23న షేక్‌హసీనా చేసిన కీలక ప్రకటనతో బంగ్లాదేశ్ లౌకికవాదం వైపు మొగ్గే అవకాశం దాదాపుగా ముగిసిపోయింది. మహమ్మద్ ప్రవక్త మదీనాలో చేసిన చివరి ప్రసంగం ఆధారంగానే బంగ్లాదేశ్ పాలన ఉంటుందనీ, ఖురాన్--సున్నత్‌లకు భిన్నంగా ఎలాంటి చట్టమూ దేశంలో రాదనీ హసీనా స్పష్టంచేశారు. లౌకికవాదాన్ని పాలనకు మౌలికసూత్రంగా పేర్కొంటూ రాజ్యాంగాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిన (1972 నవంబర్ 4) అవామీలీగ్ మతానికి రాజకీయంగా పెద్దపీటవేయటం బంగ్లాదేశ్‌కు చెడ్డమలుపుగానే చెప్పుకోవాలి. దాన్నుంచి వెనక్కివెళ్లే కొత్త రాజకీయాలు ఇప్పుడక్కడ కనుచూపు మేరలో కూడా లేవు. బంగ్లాదేశ్‌లో మూకదాడులు, మతప్రేరిత హత్యలు ఘోరమైనవి, హేయమైనవి, మానవతా దృక్పథనికి వ్యతిరేకమైనవి. అయినా వాటిని ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, లౌకికవాదానికి నిబద్ధమైన దేశంగా బలంగా ఖండించలేని నైతిక సందిగ్ధతలో భారత్ ఉండిపోతున్న పరిస్థితే కనపడుతుంది. హిందూ మతాభిమాన ఉద్వేగాలతో సామాజిక మాధ్యమాల్లో ఖండనలు తీవ్రంగానే వెలువడుతున్నాయి. కానీ విశ్వమానవ పౌరహక్కుల దృష్టితో చూస్తే అవి పరిమితమైనవి, పాక్షికమైనవి. మత ఆలోచనలకు అతీతంగా ఆధునిక నాగరికత అందించిన పౌరహక్కుల పరిధి చాలా విశాలమైంది. ఆ పౌరహక్కుల స్పృహ లోతుగా మన హృదయాల్లో, మనసుల్లో పాదుకుంటే అన్నిరకాల మతవిద్వేష దాడులపై ఆగ్రహం కలుగుతుంది. ఆవేశం పెల్లుబికుతుంది. వివేచనతో కూడిన ఆచరణను పురిగొల్పుతుంది. బయటే కాదు దేశంలోపలా పెట్రేగుతున్న విద్వేషాలకు ఎదురొడ్డి నిలబడగలిగితేనే ఆ పౌరహక్కులకు సార్థకత ఉంటుంది. అలా చేయలేనప్పుడు మనకు నైతికశక్తి కొరత ఏర్పడుతుంది. బంగ్లాదేశ్‌లోని అకృత్యాలపై బలహీన గొంతులకు కారణం ఆ కొరతే!

# మితవాద ప్రభుత్వాలు ‘పనిహక్కు’ను ఎందుకు వ్యతిరేకిస్తాయి?

ప్రపంచంలోనే అతిపెద్ద డిమాండ్ ఆధారిత ఉపాధి హామీ చట్టాన్ని (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం) రద్దు చెయ్యడం అంటే శ్రమను గౌరవిస్తూ రాజ్యం హక్కుగా కల్పించిన సంక్షేమాన్ని నీరుగార్చి, భూస్వామ్యం దయమీద ఆధారపడిన నిరంకుశ, వివక్షతకు తావిచ్చే మితవాద సంక్షేమ పథకాన్ని రుద్దడమే. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ‘విబిజి రామ్ జి’ పథకం (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్-గ్రామీణ్) మరోసారి గ్రామీణ పేదలను ‘పైవాడి’ దయకు వదిలేసింది. ‘ఉపాధి హక్కు’ ప్రజాస్వామికంగా పేదలకు లభించిన హక్కుగా వారికి సాధికారత కల్పించడంతో పాటు భూస్వామ్య వర్గాలతో వాని బేరసారాల శక్తిని ఇనుమడింప చేసింది. అటువంటి ఉపాధి హామీ చట్టాన్ని ఉపసంహరించడం మూలంగా గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం ప్రబలి, వేతనాలు దిగజారి, గ్రామీణ ప్రాంత ఆదాయాలు పడిపోతాయి. గ్రామీణ ప్రాంత నయాధనిక వర్గానికి కూలీల మార్కెట్ మీద పట్టు పెరిగి, మరింత దోపిడి సాగించే అవకాశాలు పెరుగుతాయి. ఉపాధి హామీ అమలులోకి వచ్చాక పనికి చెల్లించే వేతనాల కన్నా శ్రామికుల మార్కెట్‌కి గిరాకీ పెరగడం మూలంగా పరోక్షంగా గ్రామీణ ప్రాంత పేదల ఆదాయాలు పెరిగాయని వివిధ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా మోడీ ప్రభుత్వం ఉపాధి హామీకి నిధుల కేటాయింపుల్లో కోతవిధిస్తూ దానిని నీరుగార్చే ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చింది. చివరికి పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండానే రద్దు చేసింది. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ అమలులో నిధుల దుర్వినియోగం జరుగుతూ ఉందని ఒక పథకం ప్రకారం నిధుల దుర్వినియోగం జరుగుతూ ఉందని ప్రచారం సాగించడం ద్వారా ప్రజానీకంలో ఈ పథకం అంతా అవినీతిమయం అనే అభిప్రాయం పాదుకొల్పడానికి గట్టి ప్రయత్నమే చేశారు. అయితే దీని అమలులో దుర్వినియోగాన్ని నివారించేందుకు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు హాజరు, చెల్లింపులను డిజిటలైజ్ చేశాయి. వాస్తవానికి నిధుల దుర్వినియోగం అనేది దీని కేటాయింపులతో పోలిస్తే అతి కనిష్ఠంగా ఉన్నాయి. దీనికి కూడా అవకాశం లేకుండా మరింత పారదర్శకంగా అమలు చేయడానికి తగిన చర్యలు చేపట్టాల్సిందిపోయి మోడీ ప్రభుత్వం ఏకంగా ఉపసంహరించింది. ప్రభుత్వం చేపట్టిన అనేక భారీ ప్రాజెక్టుల్లో ఉపాధి హామీ అమలులో జరిగిందని చెప్పుకొస్తున్న దుర్వినియోగానికి మించిన స్థాయిలో ఎన్నో రెట్లు అవినీతి, లంచాల చెల్లింపులు జరిగాయని ఇప్పటి వరకూ అనేక వార్తలు వెలువడ్డాయి. అలాంటప్పుడు ఉపాధి హామీని రద్దు చేసినట్లు ఈ ప్రాజెక్టులను రద్దు చెయ్యాలి కదా..! కానీ అలా జరగలేదు, జరగదు కూడా. ఎందుకంటే ఈ భారీ ప్రాజెక్టులలో జరిగే భారీ అవినీతి భాగోతాల్లో పాలకశక్తుల, సంపన్న వర్గాల పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉంటాయి. అదే పేదల విషయానికి వస్తే, అందులోనూ ఒక హక్కుగా ఉపాధి, దానికి తగ్గ వేతనం పొందడం విషయానికి వస్తే ఏ కొద్ది పాటి దుర్వినియోగం అయినా ఏకంగా దాని రద్దుకే దారి తీస్తుంది. ఇక్కడ నిధుల దుర్వినియోగం కన్నా దీని మూలంగా శ్రమ దోపిడీ ఇష్టారాజ్యంగా సాగించుకోవడానికి అవకాశం లేకుండా పోవడమే కులీన శక్తులకు కంటగింపుగా మారింది.



**బహుముఖ దాడి**

ఉపాధి హామీ ఉపసంహరణ మూలంగా గ్రామీణ పేదలు బహుముఖ దాడికి గురవుతారు. ఒక హక్కుగా ఉపాధిపొందే అవకాశం కోల్పోతారు. తక్కువ కూలికి పనిలో కుదురుకోవాల్సి వస్తుంది. ఉపాధి పొందడంలో కులవివక్షకు, లింగ వివక్షకు లోనవుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామీణ భూస్వాములు, నయా ధనిక వర్గాల చెప్పుచేతల్లో నలిగి పోవాల్సి వస్తుంది. ఫ్యూడల్ రాజకీయ, ఆర్థిక ఆధిపత్యానికి తలొగ్గాల్సివస్తుంది. మోడీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ‘విబి జి రామ్‌జి’ పథకం మూలంగా రాష్ట్ర ప్రభుత్వాల మీద విపరీతమైన ఆర్థిక భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా ఏటికేడాదికి రాష్ట్ర ప్రభుత్వాలకు అందాల్సిన నిధులు తగ్గిపోనున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు దీని అమలుకు అయ్యే ఖర్చులో 40 శాతం వాటా భరించాల్సి రావడం అంటే అంత శక్తిలేని రాష్ట్రాలన్నింటా ఈ పథకం విస్తృతి కుంచించుకుపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద డిమాండ్ ఆధారిత ఉపాధి కల్పనా పథకం అమలు ద్వారా గ్రామీణ పేదలకు ఏటా కనీసం వందరోజులు పని కల్పించాల్సిన చట్టబద్ధమైన బాధ్యతను నిధుల లభ్యత సాకుగా చూపించి అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు వదిలించుకుంటాయి.

పైపెచ్చు కొత్త పథకంలో ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ‘నోటిఫై’ చేసిన ప్రాంతాలలో మాత్రమే అమలు చెయ్యాలని పొందుపరిచిన నిబంధన మూలంగా ఈ సంక్షేమ పథకాన్ని కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే అది దాని రాజకీయ ప్రయోజనాలకు అనుగుణమైన సాధనంగా వాడుకుంటుంది. లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికవర్గం హక్కుల మీద దాడి చేసినట్లే జి రామ్‌జి పథకం ద్వారా గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల హక్కుల మీద మోడీ ప్రభుత్వం దాడికి దిగింది. ఉపాధి హామీ హక్కును లాగేసుకోవడం మూలంగా భూస్వాములు, గ్రామీణ సంపన్న వర్గాలు, కాంట్రాక్టర్లతో గ్రామీణ కార్మికుల బేరసారాలు ఆడే శక్తి బలహీన పడుతుంది. గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గుతాయి. నిరుద్యోగం ప్రబలుతుంది. దీని మూలంగా పట్టణాలకు వలసలు పెరుగుతాయి. వ్యవసాయేతర అసంఘటిత రంగంలోకి మరింత మంది వచ్చి చేరుతారు. దాంతో ఈ రంగంలో కూడా కార్మికుల బేరసారాల శక్తి తగ్గి వాని ఆదాయాలు పడిపోతాయి. వలస కార్మికులపై ఇష్టారాజ్యంగా దోపిడి కొనసాగుతుంది. ఉపాధి హామీలో స్థానిక అవసరాలకు అనుగుణంగా వివిధ ఆస్తుల నిర్మాణం చేపట్టే స్వతంత్రత, స్వేచ్ఛలను కొత్త పథకం హరించి వేస్తుంది. ఉపాధి హామీలో ఉన్న వికేంద్రీకరణ స్వభావం ఆవిరిఅయిపోతుంది. కులం, లింగ వివక్షలకు తావు లేకుండా ఉపాధి ఎందే గౌరవప్రదమైన హక్కుకు గ్రామీణ పేదలు, కార్మికులు దూరమవుతారు. ఉపాధి హామీ ఉపసంహరణ మూలంగా గ్రామీణ భారతంలో తిరిగి ఫ్యూడల్ శక్తుల ప్రాబల్యం, ఆధిపత్యం జడలు విప్పుతుంది. భూస్వామ్య సమాజపు అవలక్షణాలన్నీ తిరిగి ప్రాణం పోసుకుంటాయి. హక్కులను ఒకసారి వెనక్కి తీసుకుంటే అది అధికార పొందికను హక్కుల అమలుకు ముందున్న పరిస్థితినే కాదు అంతకన్నా దారుణమైన పరిస్థితులకు దారితీస్తుంది. నిస్సహాయుల ఓటమిని వేడుకగా జరుపుకుంటుంది. పేదల తలరాత ధనవంతులు, బలవంతుల చేతుల్లో ఉంటుందన్న అప్రకటిత సామాజిక నియమాన్ని సమాజం మీద రుద్దుతుంది. దీని మూలంగా దోపిడికి గురవుతున్న వారిని, అణగారిన ప్రజానీకాన్ని సంఘటితం చెయ్యడం దుర్లభంగా మారుతుంది. ఇది గ్రామీణ పేదల వర్గబలం మీద దాడి చెయ్యడం మినహా మరొకటి కాదు.

**ఉపాధి సంబంధిత హక్కులు**

మితవాద ప్రభుత్వాలు తమ విచక్షణాధికారంతో సాయం అందించాలన్నదే విధానం తప్ప ప్రజలకు హక్కుగా అందించాలని భావించవు. ప్రత్యేకించి డిమాండ్ యాజమాన్య నిర్వహణలో భాగంగా ఉపాధి కల్పనలో రాజ్యం జోక్యం చేసుకోవడం తగదనేది ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశం. ఈ నేపథ్యం నుంచి పరిశీలిస్తే ఉపాధి హామీకి చాలా ప్రత్యేకతలు, విశిష్టతలున్నాయి. ఇది వికేంద్రీకరించబడిన, గ్రామీణ పేదలకు హక్కులు కల్పించే, పనికల్పించమని డిమాండ్ చేసే గ్రామీణ పేదలకు ప్రభుత్వం పూచీ పడాల్సిన చట్టాన్ని విబిడి రామ్‌జి పథకం పేరిట ఒక్క కలం పోటుతో నేల కూల్చేశారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా అనేక మితవాద ప్రభుత్వాలు, మన కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పనతో సంబంధంలేని నగదు బదిలీ వంటి కొత్తరకం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి.

నయా ఉదారవాద ప్రభుత్వాలు ఫ్యాక్టరీ కార్మికులకు, మిగిలిన కార్మిక వర్గానికి సంబంధించి ఒకే తరహా సంస్కరణలను అమలు చేస్తున్నాయి. ఇప్పటి వరకు అమలవుతూ ఉన్న హక్కులను హరించడం, ఉమ్మడి బేరసారాలకు అవకాశం కల్పించే సంస్థాగత వ్యవస్థలను నీరుకార్చడం, దోపిడికి గురయ్యే కార్మికులు తమని తాము ఒక వర్గంగా భావించే సంస్కృతిని, అస్థిత్వాన్ని బలహీనపరచడరొ ఇవన్నీ అందులో భాగమే. తద్వారా పనిప్రదేశాల్లో పెట్టుబడిదే ఇష్టారాజ్యంగా పరిణమిస్తుంది. మరోపక్క నుండి రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, ఆడపిల్లలు, విద్యార్థులు, గిరిజనులు, సమాజంలో అణగారిన వివిధ కులాల వారికి నగదు బదిలీ పథకాల ద్వారా కనీస ఆర్థిక సాయం అందచేస్తుంటాయి. ఇందులో శ్రమకి గుర్తింపు లేదు కేవలం పౌరగుర్తింపే ఆధారం. ఈ పథకం మూలంగా లబ్దిదారుల జీవన వ్యయంలో కొంత ఊరట లభిస్తుంది. కానీ ఇదే మితవాద ప్రభుత్వాలు ఉపాధి సంబంధిత సంక్షేమ పథకాల అమలుకు ముందుకు రావు. కారణం ఏంటంటే ఈ ఉచిత నగదు బదిలీ పథకాలు ఆయా లబ్దిదారులలో కృతజ్ఞతాభావాన్ని కలిగించి తమకు రాజకీయ లబ్ది చేకూరుస్తారని గట్టిగా విశ్వసించడమే. వాస్తవానికి ఈ పథకాలకు అయ్యే వ్యయం అంతా ఆయా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలకు సమకూరే ఆదాయాల నుంచే ఖర్చు చేస్తారు. ఈ ఆదాయాల్లోని పన్నుల రూపేణా వచ్చే ఆదాయం ఇదే పేదలు, లబ్దిదారులు కూడా సమకూరుస్తారు. అయినా పేదలు, వివిధ తరగతుల ప్రజానీకానికి తమ ప్రభుత్వం ఉదారంగా లబ్ది చేకూరుస్తుంది అని వారిని నమ్మించగలుతున్నాయి. ఎన్నికలలో లబ్ది పొందగలుగుతున్నాయి. ఒకవేళ ఇలాంటి పథకాలను అర్థాంతరంగా నిలిపి వేసినా ఇదేదో ప్రభుత్వం ఉదారంగా అందించిన ఉచిత సాయమే తప్ప హక్కు కాదన్న భావనతో ఆయా తరగతుల ప్రజానీకం తిరగబడే అవకాశమూ ఉండదు. అదే ఉపాధి హామీ మూలంగా ఇలాంటి రాజకీయ లబ్దులకు అవకాశం తక్కువ. పని చేశాం కాబట్టి మా కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది అని భావించడమే కాదు మరింత మెరుగైన ప్రతిఫలం కావాలని డిమాండ్ చేసే తత్వం వారిలో పెరుగుతుంది. అంటే ఉపాధి హామీ అమలు ద్వారా కష్టజీవులలో వర్గ స్పృహ పెరుగుతుంది. అదే ఉచిత నగదు బదిలీ పథకాల ద్వారా అయితే కృతజ్ఞతా భావన బలపడుతుంది. పాలక శక్తులకు ప్రజలలో కృతజ్ఞతా భావం లబ్ది చేకూరుస్తుంది. అందుకే ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని బుజ్జగించడానికి నగదు బదిలీ పథకాలు వాటంగా అందివచ్చాయి. ప్రజలు ఒక హక్కుగా వీటి కోసం పోరాడలేరు. ఎందుకంటే ప్రభుత్వ ఉదారత మీద ఆధారపడిన వారిగా వారిని వారు భావించుకునేటట్లుగా పాలకవర్గాలు పనిచేస్తాయి గనుక.

నూతనంగా ప్రవేశపెట్టిన పథకంలో ఏ రాష్ట్రంలో, ఏ ప్రాంతంలో, ఏయే పనులు చేపట్టాలి. అనేది మోడీ ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. తద్వారా కార్మికులకు ‘హక్కు’గా దాఖలు పడాల్సిన ఉపాధి ప్రభుత్వం ‘దయ’తో కల్పించిన భావనగా పాదుకొల్పడానికి మోడీ ప్రభుత్వం ఎత్తు వేసింది.

# రాష్ట్రాలపై దాడి

బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే రాష్ట్రాలు బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదార పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగ నుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. ప్రధాన మంత్రి హోదాలో నరేంద్రమోడీ రెండు సార్లు వచ్చినప్పటికీ సాకారం కాని రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారి కాకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోంది. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది.

## హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 57న విడత 'ఫిట్ ఇండియా- సండేస్ ఆన్ సైకిల్ -

### పాల్గొననున్న భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్, పారాలింపియన్ దీప్తి జీవంజి, ఇతర ప్రముఖులు

### డిసెంబర్ 2024లో 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ శ్రీ మన్‌సుఖ మాండవీయ



హైదరాబాద్ జనవరి 16 నిర్భయవార్త సిటీబ్యూరో శారీరక ధృడత్వం, ఏకాగ్రత, సామాజిక భాగస్వామ్యం అనే వినూత్న కలయికతో ఈ ఆదివారం జరగనున్న 57వ విడత 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిళ్లకు ఆతిథ్యం ఇచ్చేందుకు హైదరాబాద్ నగరం సిద్ధమైంది. ఆధ్యాత్మిక, ఆరోగ్య సంరక్షణ విషయంలో ఈ కార్యక్రమానికి ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తూ రంగారెడ్డి జిల్లా చేగూరు గ్రామం సమీపంలోని కన్హా శాంతి వనం ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం కలిగిన హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఈ కార్యక్రమంతో జతకలిసింది. డిసెంబర్ 2024లో యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ శ్రీ మన్సుఖ్ మాండవియా ప్రారంభించిన ఈ 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిళ్ల.. శారీరక దృఢత్వం, స్వచ్ఛమైన వాతావరణం, సుస్థిరతను ప్రోత్సహించే ఒక 'ప్రజా ఉద్యమం'గా మారింది. ఈ ఉద్యమంలో దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా ప్రదేశాలలో 22 లక్షల కంటే ఎక్కువ మంది భాగస్వాములయ్యారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్ణ కార్యక్రమంలో పదేపదే ఈ కార్యక్రమం గురించి ప్రస్తావించారు. ఈ ఉద్యమం ద్వారా భారత్.. ఆరోగ్యాన్ని దినచర్యతో, శ్రమను క్రమశిక్షణతో, వ్యక్తిగత శ్రేయస్సును దేశ శ్రేయస్సుతో సమతుల్యం చేయడం నేర్చుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థూలకాయంపై పోరాటం, కాలుష్యానికి పరిష్కారం అనే రెండు ముఖ్యమైన అంశాలపై పనిచేస్తూ ప్రజలకు కర్బన ఉద్గారాలను తగ్గిస్తూనే ఆరోగ్యంగా ఉండటానికి ఒక సులభమైన, ఆహ్లాదకరమైన మార్గాన్ని అందిస్తుంది. 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిళ్ల 57వ విడతలో భారత మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌తో పాటు పారిస్ 2024 పారాలింపిక్ కాంస్య పతక విజేత– అర్జున అవార్డు గ్రహీత (2025)– ప్రపంచ రికార్డు సాధించిన దీప్తి జీవంజి, ఇతర అథ్లెట్లు పాల్గొననున్నారు. ఆసియా జూనియర్, ఆసియా 'యూ20' ఛాంపియన్‌షిప్‌లలో డబుల్ ఆసియా రిలే మెడలిస్ట్ అయిన స్ప్రింటర్ వీ. హిమ తేజ.. ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో 2000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో ఐదో స్థానంలో నిలిచిన మిడిల్ డిస్టెన్స్ రన్నర్ సల్లా మహేష్.. దక్షిణాసియా ఛాంపియన్‌షిప్ వెండి పతక విజేత, వరల్డ్ యూనివర్శిటీ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఎండ్యూరెన్స్ స్పెషలిస్ట్ మోహిత్ చౌదరి ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకురానున్నారు. వీరితో పాటు దక్షిణాసియా ఛాంపియన్‌షిప్‌లో 800 మీటర్ల పరుగులో కాంస్య పతక విజేత, వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఎం. వెంకట్రామ రెడ్డి.. ఆసియా యూత్ గేమ్స్‌లో హైజంప్‌లో పోటీపడిన యశ్విత పొతనపల్లి.. ఏయూ ఐఎస్‌బీఏఎం వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఎం. ఉమా కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. క్రీడల్లో రాణించేందుకు, రోజువారీ జీవితానికి శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, చురుకైన జీవనశైలికి సాధారణ పునాదులు అనే సందేశాన్ని వీరు బలపరచనున్నారు. ఇది సైక్లింగ్ ఉద్యమానికి పోటీతత్వ శక్తి, స్ఫూర్తిని అందిస్తుంది. ఫిట్ ఇండియా ఛాంపియన్లు, అంబాసిడర్లు కూడా సైక్లింగ్ మార్గ మధ్యలో ప్రజలతో కలిసి పాల్గొంటూ అన్ని వయసుల వారిని ఉత్తేజపరుస్తారు. సైక్లింగ్‌తో పాటు యోగా, జుంబా, టగ్–ఆఫ్–వార్, రోప్ స్కిప్పింగ్, ఇతర శారీరక కార్యకలాపాలు కూడా సమాంతరంగా జరగనున్నాయి. శారీరక ధృడత్వాన్ని దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా మార్చాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. 2019 ఆగస్టు 29న 'ఫిట్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల ప్రవర్తనలో మార్పులు తీసుకురావడం, శారీరక శ్రమతో కూడిన జీవనశైలి వైపు మళ్లించటం అనేవి ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

**ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ – హైదరాబాద్ వివరాలు:** తేదీ: జనవరి 18, 2026 (ఆదివారం)మీడియా రిపోర్టింగ్ సమయం: ఉదయం 7 గంటలకు వేదిక: గచ్చిబౌలి స్టేడియం

## విద్యతోనే పేదల జీవితాలలో వెలుగులు

**ప్రతి ఒక్కరూ చదువులపై దృష్టి సారించండి.**
**డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి.**




చర్ల, జనవరి 16 నిర్భయ వార్త ప్రతినిధి. విద్య పేదల జీవితాలలో వెలుగులను నింపుతాయని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని భద్రాచలం డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోరా పెద్దిరెడ్డి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు ఆనంద భాస్కర్ జన్మదినం పురస్కరించుకొని పెద్దిరెడ్డి ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయంకు 75 కేజీల బియ్యం, అంబేద్కర్ నగర్ కు చెందిన మానసిక వికలాంగురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. వనవాసీలో జరిగిన కార్యక్రమంలో పెద్దిరెడ్డి మాట్లాడారు. ఆనంద భాస్కర్ జన్మదినం సందర్భంగా వితరణను అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్దులకు వసతి కల్పించి వారి ఉన్నతికి వనవాసీ కృషిచేయడం అబినందనీయమని అన్నారు. ఇక ముందు కూడా సంస్దకు ఎటువంటి సహాయ సహకారాలను అందచేసేందుకు సిద్దమని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలు చదువుల ద్వారానే బాగు పడతాయని అన్నారు. నేడు మన కళ్లముందు అనేకమంది ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్దితిలో ఉన్నవారి అనేక ఉదాహరణలు ఉన్నాయని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ గిరిజనులలోని నిరుపేదలకు ప్రయోజనం కలిగించేందుకు వనవాసీ ఏర్పడ్డదని తెలిపారు. వారి అభ్యున్నతికి కృషి చేస్తూ జీవితాలలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. గిరిజన విద్యార్దులను ఉత్తములుగా తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయడమే సంస్ద లక్ష్యమని పేర్కొన్నారు. అబశ్రీశ్రీసంస్ద ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయ సహకారాలను తీసుకోదని, కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని స్పష్టం చేసారు. ఇంతటి మహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్దకు వెన్నుదన్నుగా నిలిచేందుకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువులకు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనవాసీ కొమరం భీం విద్యార్ది నిలయం అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, లవన్ కుమార్ రెడ్డి, మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



సింగరేణి జనవరి 16 నిర్భయవార్త రిపోర్టర్. సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తిమ్మారావుపేట ఏడిఈ ఎండి యాసిన్ తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఈ లు తెలిపారు. కావున సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

### రేపు ఖమ్మంలో సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు
### లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
### అరుణ వర్ణంగా భద్రాద్రి జిల్లా కేంద్రం
### భారీ హోర్డింగ్లు, కటౌవుట్లు, సైన్బోర్డులు
### జిల్లా నుండి 15వేల వాహనాల్లో 70వేల మంది తరలింపు
### కూనంనేని సారధ్యం, పాషా ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :కొత్తగూడెంభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై 100సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమే గర్వించేలా ఖమ్మం గుమ్మంలో రేపు (ఆదివారం) శత వసంత ఉత్సవాల ముగింపు సభ కనీవినీ ఎరుగని రీతిలో జరగనుంది. ఇందుకోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం అనే నినాదం మార్మోగుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సారధ్యం, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలో శత వంసత ఉత్సవాల ముగింపు సభవిజయ వంతానికి పనులు పూర్తయ్యాయి.భారత స్వతంత్రాని కంటే ముందే 1925 సం. డిసెంబర్ 26న కాన్పూరులో సిపిఐ ఆవిర్భవించింది. భారత దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలూత నినదించిన ఏకైక పార్టీ సిపిఐ. బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం సిపిఐ రాజీలేని పోరాటం సాగిస్తుండటంతో తట్టుకోలేని బ్రిటీష్ పాలకులు ఆ రోజుల్లో పార్టీపై నిషేదాన్ని విధించారు. పలు రకాల కుట్ర కేసులు పెట్టి నాయకులను జైళ్ల పాలు చేశారు. అయినప్పటికీ ఎక్కడ బెనుకు; తొనుకు లేకుండా కార్మిక, విద్యార్థి, యువజ, రైతు, మహిళా, తదితర ప్రజా సంఘాలను బలంగా నిర్మించి వెట్టి చాకిరీ, దోపిడీ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించింది. ఆ నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు, త్యాగాలు, రక్త తర్పణాలతో ప్రజలు మెచ్చిన పార్టీగా వారి గుండెల్లో చెరగని మద్ర వేసుకుని ముందుకు సాగుతోంది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సిపిఐ చేసిన, చేస్తున్న అనేక పోరాటాలు పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపాయి. నిరంకుశ నిజాంకి వ్యతిరేకంగా సాగించిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణత్యాగాలు చేశారు. భూమి లేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని సిపిఐ పంచింది. ఈ క్రమంలో నిజాం పాలన నుండి సుమారు మూడు వేల గ్రామాలకు విముక్తి కలిగించింది. అదే విధంగా చిన్నరాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించిన సిపిఐ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలినాళ్ల నుండి తన గళాన్ని వినిపించింది. ఆఖరికి తెలంగాణ మలిదశ ఉధ్యమంలో పెద్దన్న పాత్ర పోషించి స్వరాష్ట్ర సాధనలో తనదైన పాత్రను కమ్యూనిస్టు పార్టీ పోషించింది. ఈ వందేళ్ల మహత్తర ఉధ్యమాల ప్రయాణంలో సిపిఐ చేసిన అనితర త్యాగాలు, అలు పెరగని పోరాటాలు అజరామరం.జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదులుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలాడుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతున్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకుంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరించుకుంటోంది.జిల్లా నుండి 70 వేల మంది : ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది. ఇందు కోసం ఖమ్మం జిల్లా కేంద్రం నలుమూలల నుండి నాలుగు భారీ ర్యాలీలు సభా ప్రాంగణానికి పోటెత్తనున్నాయి. ఈ సందర్భంగా 10వేల మంది జనసేవాదళ్ రెడ్షర్ట్ వాలంటీర్ల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అనంతరం కళాశాల మైధానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారు.జిల్లా కేంద్రం అరుణ వర్ణం: ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం అరుణ వర్ణంగా మారింది. లక్ష్మీ దేవిపల్లి మండలం మొదులుకుని, కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో ఎర్ర జెండాలు, తోరణాలు రెపరెపలా దుతున్నాయి. అదే విధంగా ఐదు నియోజకవర్గాల్లో ప్రతీ గ్రామంలో సిపిఐ జెండాలు, తోరణాలు ఉత్సవ శోభకు అద్దం పడుతు న్నాయి. జిల్లా కేంద్రం కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఆర్చీ ఆకట్టుకు ంటోంది. ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ఉత్సవ సందడిని మరింత రెట్టింపు చేస్తోంది. మరో ప్రక్క విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన నిలువెత్తు బోర్డులు ఆకట్టుకుంటుండగా, విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు మరింత ఆకర్షణగా నిలుస్తు న్నాయి. ఈ సైన్ బోర్డులు రాత్రి వేళల్లో విద్యుత్ కాంతులను వెదజల్లుతుండగా ఆ ప్రాంతమంతా అరుణ వర్ణాన్ని సంతరిం చుకుంటోంది.జిల్లా నుండి 70 వేల మంది ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైధానంలో సిపిఐ శంత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా 70 వేల నుండి 1 లక్ష మంది వరకు తరలుతున్నారు. ఇందుకోసం 15వేల వాహనాలు జిల్లా వ్యాప్తంగా కదులుతున్నాయి. వాహనాల సమకూర్పుకు సంబంధించిన పనులు ఇప్పటికీ పూర్తయ్యాయి. ఆయా ప్రాంతాల సిపిఐ నాయకత్వం పనుల్లో నిమగ్నమై ఉంది. 18వ తేదిన ఖమ్మంలో భారీ ప్రదర్శన సాగనుంది.

## కారేపల్లిలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల, పతంగుల పోటీ..



సింగరేణి జనవరి 16 నిర్భయవార్త రిపోర్టర్. సింగరేణి మండల కేంద్రంలో శుక్రవారం సంక్రాత్రి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ టోనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, పతంగుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ఆసక్తి కల గ్రామస్తులు ఉత్కంఠ భరితంగా కొనసాగిన ముగ్గుల పోటీలో మహిళా మణులు పాల్గొన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్, పాల్గొన్న మహిళ మణులకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సందడిలో భాగంగా పతంగుల పోటీ నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం త్వరలో జరుగుతుందని తెలిపారు.

## నేత్రపర్వంగా గోదా రంగనాధుల కళ్యాణం. నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో గోదా రంగనాధుల కళ్యాణం వైభవంగా జరిగినది.సాంప్రదాయ బద్ధంగా సాగిన కళ్యాణ క్రతువులో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు.కొత్తగూడెం పట్టణంలో వికాస తరంగిణి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవముల సందర్భంగా శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం నేత్రపర్వంగా ఆలయ అర్చకుల మంత్రోచ్చారణ మధ్య కళ్యాణ తంతును సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు, డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ , పురప్రముఖులు డాక్టర్ నాగరాజు ,డాక్టర్ విజయకుమార్, తాటిపల్లి.శంకర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## రిక్షా పుల్లర్ బిడ్డ, జడ్జి బిడ్డ ఒకే స్కూళ్లో చదవాలి: సుప్రీంకోర్టు




భద్రాద్రి కొత్తగూడెం జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : భారతదేశంలో విద్యా వ్యవస్థ ద్వారా రాజ్యాంగం ఆశించిన 'సౌభ్రాతృత్వం' లక్ష్యాన్ని సాధించే దిశగా సుప్రీంకోర్టు కీలక అడుగు వేసింది. ఒక రిక్షా కార్మికుడి పిల్లలు మల్టీ మిలియనీర్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిల్లలతో కలిసి ఒకే తరగతి గదిలో చదువుకున్నప్పుడే అసలైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) కింద ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించిన 25% ఉచిత సీట్ల అమలుపై విచారణ చేపట్టింది. ఇందుకు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సారథ్యం వహించింది. ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజమైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. కొఠారి కమిషన్ నివేదిక ప్రస్తావన చూడగా సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు వివక్ష లేకుండా విద్యను అభ్యసించే సాధారణ పాఠశాల వ్యవస్థపై గతంలో కొఠారి కమిషన్ ఇచ్చిన నివేదికను కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. పేద పిల్లలు ధనిక వాతావరణంలో ఇమడగలరా? అనే సందేహాలను పక్కన పెట్టాలని, ఉపాధ్యాయులు ఆ పిల్లల నేపథ్యాలను ఒక వనరుగా మార్చుకుని వారి గౌరవాన్ని పెంచాలని సూచించింది.

## మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం.




జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ×ణూజ క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి మరియు కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి మరియు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించారు.గమనిక:తమ పిల్లలను చేర్పించడానికి పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించగలరు.

## మున్నేరు ప్రాజెక్టు కట్టాలని కరపత్రాలువిడుదల 98 జీవోను రద్దు చేయాలి



గార్ల. జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :98 ఉత్తర్వులను రద్దు చేయాలని మున్నేరు ప్రాజెక్టును కట్టి ప్రజలకు తాగునీరు రైతన్నలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని కోరుతూ కరపత్రాలను మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, కో కన్వీనర్స్ స్థానిక నెహ్రూ కూడలిలో శుక్రవారంవిడుదల చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు గౌని ఐలయ్య శీలంశెట్టి రమేష్ కందునూరి శ్రీనివాస్ జంపాల విశ్వ కత్తి సత్యం, సక్రు. మురళి తారకరామారావు జడ సత్యనారాయణ కట్టెబోయిన శ్రీనివాస్ కత్తి సత్యం షఫీ యుద్దీన్ అలవాల రామారావు మీగడ శీను చంద్రశేఖర్ పానుగంటి రాధాకృష్ణ జంపాల వెంకన్న రైతులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026--27 విద్యా సంవత్సరా నికి గాను ఆన్‌లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడా నికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ. డి. ఓ. సీ క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈసందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి మరియు కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేర్పించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి మరియు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే. సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించారు.













# - పుంగనూరు టీడీపీ ఇంచార్జ్ అందరికీ టార్గెట్ అయ్యారా..

**- చల్లా బాబు దూకుడుకు బ్రేకులు వేస్తున్నదెవరు..**
**- చల్లా బాబుపై హైకమాండ్‌కు ఫిర్యాదులు చేస్తున్నదెవరు..**

అన్నమయ్య జిల్లా, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : మదనపల్లి -:- స్టేట్ మొత్తం కూటమిదే హవా. ఆ నియోజకవర్గంలో మాత్రం ఆ వైసీపీ సీనియర్ లీడర్‌దే జోరు. అలాంటి బలమైన నేతతో ఢీ అంటే ఢీ అంటున్న ఆ టీడీపీ లీడర్ ప్రస్తుతం ఇంటా, బయట అందరికీ టార్గెట్ అయిపోయారట. ఆయన దూకుడుకు కళ్లెం వేసేందుకు సొంత పార్టీ నేతలే బ్రేకులు వేస్తున్నారట. దీంతో అప్పుడు ప్రతిపక్షంలో ఇప్పుడు అధికార పార్టీలో ఉండి కూడా సేమ్ సీన్‌ను ఫేస్ చేస్తున్నారట ఆ నేత. ఇంతకు ఎవరా లీడర్. ఆయనకు వచ్చిన కష్టమేంటి.

**చల్లా బాబు దూకుడుకు బ్రేకులు వేస్తున్నదెవరు..**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని ఓటమి నేత చల్లా బాబు భావించారట.

**అధికారంలోకి వచ్చినా దక్కని ప్రయారిటీ..**

ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా ఆయన మెజారిటీని చల్లా బాబు తగ్గించారు. ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట.

**అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువ..**

పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట. నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగునూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువుగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక [illegible]నికి టార్గెట్[illegible] మారి చ[illegible] బాబు [illegible]

# పాలేటి గంగమ్మ వారి సేవలో - నిస్సార్ అహ్మద్

**మకర రాశిలోకి సంక్రమించే పర్వదినమే సంక్రాంతి..**
**పెద్దిరెడ్డి కుటుంబానికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు..**



అన్నమయ్య జిల్లా, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : మదనపల్లి -:- మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీమంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి లకు అలాగే వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా హిందువుల పవిత్రమైన మూడు రోజుల పండుగ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలంటూ మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ తెలియజేశారు. జిల్లా కేంద్రమైన మదనపల్లి దరిదాపు లోని చిప్పిలిలో వెలసిన గ్రామ దేవత పాలేటి గంగమ్మను గురువారం నిసార్ అహ్మద్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మరియు పెద్దిరెడ్డి కుటుంబానికి ఈ సంవత్సరం మంచి జరగాలంటూ ఎలాంటి ఆటుపోట్లు లేకుండా మరింత ప్రజాసేవ చేయాలని అమ్మవారి దీవెనలు వీరి పై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఆలయ పూజారులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ సూర్య నారాయణుడు మకర రాశిలోకి సంక్రమించే దినాన్ని హిందువులు పవిత్ర పర్వదినం గా కొలుస్తూ నేడు సంక్రాంతి పండుగను ఇంటిల్లి పాది ఘనంగా జరుపుకుంటారని మతసామరస్యానికి ప్రతీకగా ఆప్తులను, మిత్రులను ఇళ్లకు స్వాగతించి అందరి ఐక్యతలో ఈ మూడు రోజుల పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటారని నిస్సార్ అహమ్మద్ తెలిపారు. మరొక విషయం తెలియజేస్తూ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సుఖ, సంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. పాడి పంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని, ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు పండిస్తున్న పంట చేతికొచ్చి ఆనందంగా ఉండాలని, కష్టజీవుల శ్రమకు తగిన ఫలితం పొందాలని, పశు, పక్ష్యాదుల సంతతి పెరిగి ఇంటింటా సిరులు వెల్లివిరియాలని, సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని నిస్సార్ అహ్మద్ ఆకాంక్షించారు. తదనంతరం వైసీపీ శ్రేణులు వీరికి దుశ్శాలువలు కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. వీరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి చేతుల మీదగా అమ్మవారి పేరిట క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ దేవత కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసపులేటి చలపతి, మల్లిరెడ్డి, జగన్నాథరెడ్డి, బయ్యారెడ్డి, నర్సింహారెడ్డి, నారాయణ రెడ్డి, అక్కల్ రెడ్డి, రమేష్, ఆర్ఎంపి వైద్యుడు వెంకట్రమణ, వివిస్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమణ, మల్లికార్జున రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి.. పెద్ద చీకోడు సర్పంచ్ కొమిరే నరేష్



దుబ్బాక, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మానసిక ఉల్లాసంగా క్రీడలు ఎంత దోహద పడతాయని పెద్ద చీకోడు సర్పంచ్ కొమిరే నరేష్ అన్నారు. గురువారం రోజున ప్రారంభించిన సంక్రాంతి పండగ సందర్భంగా మినీ క్రికెట్ టోర్నమెంట్ లో మాట్లాడారు... ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని,
క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమని సూచించారు. యువత మద్యానికి బానిస కాకుండా క్రీడలలో, మరియు ప్రజా సేవ కార్యక్రమాలు చేయడం లో ముందుండాలని సూచించారు. మరియు గెలుపు , ఓటములు సహజమని తెలియజేస్తూ గెలుపు ఓటములను సమానంగా చూడాలని అందరికీ తెలియజేయడం జరిగింది. గ్రామ ప్రజలు మకర సంక్రాంతి పండగ సందర్భంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమురే నరేష్, వార్డ్ మెంబర్లు ఎండి షరీఫ్, కంకణాల రాజు, కుంబాల రాజు, గ్రామ క్రీడాకారుల అసోసియేషన్ అధ్యక్షులు దొడ్ల కిషన్ గౌడ్, ఉపాధ్యక్షులు భీమరి రాజు, కాసారం కృష్ణ గౌడ్, గ్రామ యువకులు , ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాహాయం.



జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం స్థానికమండల కేంద్రంలో ఇటీవల మరణించిన షేక్ బిక్కం కు(43)గ్గానా బయ్యారంఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి పూర్వ(1996-1997) విద్యార్థులు పదివేలు ఆర్థిక సాయం చేశారు.. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా చిన్న నాటి మిత్రుడి ఆకస్మిక మరణం,మా అందరికీ తీరని లోటు అని చింతించారు. .తదానంతరం బిక్కం యొక్క కుటుంబ సభ్యులను ఓదార్చారు..

## శ్రీ గోపయ్య స్వామి, తిరుపతమ్మ తల్లి ఊరేగింపు

**గోపయ్య స్వామి కి జై... తిరుపతమ్మ తల్లికి జై**



జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మహబూబాబాద్ గార్ల మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10:21 నిమిషాలకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయంలోశ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి పూజచేసిన అనంతరం. శ్రీ గోపయ్య స్వామి, తిరుపతమ్మ తల్లి ఉత్సవ మూర్తులు రథం పై ఎక్కించి, మరో రథంలో ప్రభలతో, అమ్మవారి జ్యోతి ప్రజ్వలనతో తిరుపతమ్మ తల్లి గురు స్వాములు నగర సంకీర్తన ప్రారంభించారఅమ్మవారి ఊరేగింపు గార్ల పురవీధుల్లో అమ్మ వారి నామస్మరణ చేస్తూ,డి.జె మెతలతో, మహిళల కోలాట ఆటలతో అమ్మ వారికి భక్తులు ప్రతి ఇంటి ఎదుట మంగళ హారతులు ఇచ్చి దర్శనం చేసుకున్నరు ఇలా గార్ల పూర వీదులో అమ్మ వారి ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది.లి ఈ ఊరేగింపు భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయం చేరుకున్న తర్వాత అమ్మవారి శరణ ఘోష, హారతి, అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గోన్న భక్తులు అందరికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు "లక్ష్మి శెట్టి. శ్రీనివాస్ స్వామి" ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు మరియు ఊరేగింపులో పాల్గోన్న భక్తులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజలు చేసిన కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : తెలుగు వారి సంప్రదాయాల పండుగ సంక్రాంతి పర్వదినం సందర్భంగా గురువారం పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురం గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలుపొంది మేయర్ అయ్యేలా దీవించాలని కొత్వాల అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓజ్ూషె సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కనుమ పండుగ శుభాకాంక్షలు



గురజాల, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :గురజాల మండల ప్రజలకు కనుమ పండుగ సందర్భముగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యరపతినేనినిఖిల్ శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. పశు సంపద మనకు అసలైన సంపద రైతుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకున్న పశుసంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ పండుగ మనకు బోధిస్తుంది అని అన్నారు .ఆ విలువలను కాపాడుకుంటూ రైతులు ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. పశు పక్షాదులను చక్కగా చూసుకుంటే పకృతి కూడా కరుణిస్తుందని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదిస్తుంది. కనుమ పండుగ మీ కుటుంబాలలో సంతోషం నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలియజేశారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాల

**కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ~ AITUC పిలుపు**



జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :కొత్తగూడెం ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం,కార్మికుల హక్కుల కోసం, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-చాఖఖజ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్, హెడ్ ఆఫీస్, మెయిన్ వర్క్ షాప్, నర్స క్వార్టర్స్ తదితర పని ప్రదేశాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని,ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించు వేస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరచి పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడులను తీసుకువచ్చి పని గంటలు పెంచడం,హక్కులను హరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. భవిష్యత్తు పోరాటాలకి ఈ సభలు దోహద పడతాయని అన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్,ఎష్ట్ర శ్రీను, సుభద్ర, వినోద, అనసూర్య, లక్ష్మి, వెంకన్న, శంకర్, రమణ, అప్పారావు, లక్ష్మి, సుశాంత్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కూటమి షాక్..!

**ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం..**




అన్నమయ్య జిల్లా, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మదనపల్లి -:- ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే కూటమి సర్కార్ రాక తర్వాత సచివాలయ ప్రక్షాళన, ఉద్యోగుల వర్గీకరణతో పాటు పలు నిర్ణయాలు తీసుకుంది. ఇదే క్రమంలో ఉద్యోగుల్లో బాధ్యతను మరింత పెంచడం ద్వారా ప్రజలకు పథకాలు సక్రమంగా అందేలా చూడాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పుడు సచివాలయాల్లో ఉద్యోగుల అందుబాటు పెంచేందుకు మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండెన్స్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులు సచివాలయాల్లో అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడం ద్వారా సంతృప్తి స్థాయిలో పెంచాలని భావిస్తున్న ప్రభుత్వం వారికి ఫేషియల్ హాజరు నమోదును తప్పనిసరి చేస్తూ ఆదేశాలిచ్చింది. ఉద్యోగులు ఇకపై సచివాలయాలకు నిర్ణీత సమయాలకు కచ్చితంగా రావాల్సి ఉంటుంది. అలాగే సచివాలయాల నుంచి ఇంటికి నిర్ణీత సమయాల్లోనే తిరిగి వెళ్లాల్సి ఉంటుంది. ఇందులో ఎక్కడ తేడా వచ్చినా జీతాల్లో కోత విధించేందుకు వీలుగా ఆదేశాలు ఇచ్చింది. సచివాలయాలకు ఉద్యోగులు ఆలస్యంగా వస్తే వారి జీతాల్లో కోత విధించాలని నిర్ణయించింది. పండుగ తర్వాత నుంచీ ఈ ఆదేశాలు పక్కాగా అమలు కాబోతున్నాయి. ఇప్పటికే సచివాలయాలకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుల పేరుతో మార్పులు చేసిన ప్రభుత్వం ఇప్పుడు వాటి పనితీరులోనూ పూర్తి స్థాయిలో మార్పులు ఆశిస్తోంది. ఇందులో భాగంగానే ఉద్యోగుల అందుబాటును పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని భావిస్తోంది. దీంతో ఈ ఫేషియల్ అటెండెన్స్ నిబంధన విధించింది..

## సభ్య సమాజం తలదించుకునేలా జనసేన నాయకుడి వ్యాఖ్యలు..

**మీ దిగజారుడు వ్యాఖ్యలకు ఇదే నిదర్శనం..వైసీపీ ఘాటు వ్యాఖ్యలు..**



అన్నమయ్య జిల్లా, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : మదనపల్లి -:- సంక్రాంతి పండుగ హడావిడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఏపీలోని కోస్తా ఆంధ్ర ప్రాంతంలో కోడిపందాలు, జూదాలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీంతో జనాలందరూ ఎగబడి చూసేందుకు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా కోడిపందాలు చూసేందుకు ఏపీకి వెళ్తున్నారు. అలాగే చాలా ప్రాంతాల్లో రాత్రిపూట రికార్డింగ్ డ్యాన్సులు కూడా నిర్వహిస్తున్నారు. ఈ రికార్డింగ్ డ్యాన్సుల కోసం గోవా నుంచి అమ్మాయిలను తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రికార్డింగ్ డాన్సర్లతో ఓ జనసేన నేత దారుణంగా ప్రవర్తించినట్లు వీడియో వైరల్ గా మారింది. రాజోలు నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే దేవప్రసాద్ ముఖ్య అనుచరుడు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. రాజోలు నియోజకవర్గంలోని గోగన్న మట్టం గ్రామంలో అమ్మాయిలతో రికార్డింగ్ డాన్స్ చేయించారు. ఈ సందర్భంగా రికార్డింగ్ డాన్స్ వేపిస్తూ ఆ మహిళలను జాకెట్లు విప్పమని సభ్య సమాజం తలదించుకునేలా జనసేన నేత ప్రవర్తించిన వీడియోలో స్పష్టంగా వినిపిస్తోంది. అది ప్రస్తుతం వైరల్ గా మారింది. ఇదేనా మీ సంస్కృతి సంప్రదాయమంటూ ఈ వీడియోను చూసిన జనాలు ఫైర్ అవుతున్నారు. ప్రతి సంక్రాంతికి జనసేన నాయకులు ఇలా దారుణంగా వివరిస్తున్నట్లు ఫైర్ అవుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. జనసేన పార్టీ నాయకులకు నైతిక విలువలు లేవని మీ దిగజారుడు వ్యాఖ్యలకు ఇదే నిదర్శనమని వైసీపీ శ్రేణులు అంటున్నారు..

## రోడ్ల పైకి మురికి నీరు ప్రజలకు ఇబ్బంది...పట్టించుకోని జి పి సిబ్బంది.. దుర్వాసనతో ప్రజలకు ఇక్కట్లు



జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మహబూబాబాద్.గార్ల.. స్థానిక మండల కేంద్రం 3వ వార్డులో కొంతమంది ఇండ్లలో వాడుకున్న మురుగు నీటిని రోడ్లపైకి యదేచ్ఛగా వదిలిన, స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందిగా మారింది. రహదారిపై మురికి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురుగు నీరుని దాటుకుంటూ దేవాలయాలకు. హెల్త్ సెంటర్ కు, స్కూళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా, చెవిటి వారి ముందు శంఖం ఊదిన చందంగా మారింది. మాకు సంబంధం లేదు అంటూ వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సైడ్ కాలువలకు బదులు ఇంకుడు గుంటలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెరగటం దానివలన అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుంది కానీ కొంతమంది వారి స్వార్థ. ప్రయోజనాల కోసం ఇంకుడు గుంటలు లేకున్నా ఇండ్లకు పరిమిషన్ ఇవ్వడం ద్వారా ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్లపై నీరు నిలవడం వలన పాకురు పేరకపోయి దుర్గంధంతో పాటు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి, దీంతో డెంగ్యూ మలేరియా, మొదలగు అనారోగ్య సమస్యలు తలెత్తనున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి మురుగు నీటిని రోడ్లపైకి రాకుండా నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత పంచాయతీ పాలక వర్గంపై చర్యలు తీసుకొని, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని బాధితులు కోరుతున్నారు.

## వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం

**పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి**
**ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపుబహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ప్యూన్ బస్తి, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా ప్రచార జాతుల ద్వారా విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని, కరపత్రాలు, పోస్టర్లు, మీడియా మాధ్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు, ప్రతి గడపకు బహిరంగసభ సమాచారాన్ని చేరవేశామని, లక్షమంది జిల్లా నుంచి స్వచ్ఛందంగా ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, నాయకులు నూనావత్ గోవిందు, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, శాపావత్ రవి, మోతిరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమే..

అన్నమయ్య జిల్లా, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మదనపల్లి -:- జిల్లా కేంద్రమైన మదనపల్లె మండల పరిధిలోని కొత్త ఇండ్లు గ్రామ పంచాయతీలో గల ముస్లిం మైనార్టీల ప్రార్ధనా మందిరం మస్జిద్ - ఎ - అబుల్ ఖాసీంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనాలని ముస్లిం సోదరులు, మత పెద్దలు, ముత్తవల్లి ల ఆహ్వానం మేరకు శుక్రవారం మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అనుచరులతో కలిసి హాజరు అయ్యారు. పవిత్ర శుక్రవారం ప్రతి ముస్లిం మసీదులో నిర్వహించే ప్రార్థనల్లో పాల్గొని ఆధ్యాత్మిక చింతన పెంచుకోవడం, పరోపకా రం, దానధర్మాలు సమజ హితం కోసం పాటుపడే విధంగా సన్మార్గంలో నడవడం అల్లాహ్ కు ప్రియమైందని నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మసీద్ ప్రాంగణం వద్దకు విచ్చేసిన నిస్సార్ అహ్మద్ కు స్థానిక ముస్లింలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులు నిస్సార్ అహ్మద్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువా కప్పి పూలబొక్కే అందించి సన్మానించారు. ముస్లిం మతపెద్దలు సాదర స్వాగతం పలికి ప్రార్థనలు చేపట్టారు. ప్రార్థనానంతరం నిస్సార్ అహ్మద్ మత పెద్దలను ఆత్మీయ ంగా



పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మసీద్ సమస్యలను అడిగి విచారించారు. మసీద్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఏ సహాయం కావాలన్నా తనను నేరుగా వచ్చి కలవచ్చని సూచించారు. అనంతరం గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామాభివృద్ధిని అడిగి విచారించారు. ఈ సందర్భంగా మసీదు చూట్టూ వున్న కాలనీలలో రోడ్డు సరైన రోడ్లు లేవని నిస్సార్ అహమ్మద్ దృష్టికి తీసుకొచ్చారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో రెండవ సారి వైయస్ జగన్ ముఖ్యమంత్రి కాబోతారని మన ప్రభుత్వం వస్తానే మీ సమస్యలన్నీ తీరిపోతాయని మళ్లీ స్వర్ణ పాలన రాబోతుందని మన వైసీపీ పాలనలో ప్రతి ఒక్కరు ఆనందంగా పాలన అందిస్తారని గత పాలన కంటే రాబోయే పాలన మరింత ప్రజలకు చేరువవుతుందని నిషా అహ్మద్ పేర్కొన్నాను. ఈ కార్యక్రమం లో షేక్ ఇర్ఫాన్, నూర్ మొహిద్దీన్ ఖాన్, యూనస్, ఫక్రుద్దీన్, సత్తార్, నవాజ్, టమోటో నాసిర్, యాసిన్, జహీర్, సాదిక్, జబివుల్లా, ఇమ్రాన్, తాజ్, సమద్, షానవాజ్, హబీబ్, జైనుద్దీన్, మోస్, ఎలియాస్, నాసీర్ మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# సౌభ్రాతృత్వం అంటే సంక్షేమం కాదు ఆబాద్ పార్టీ ప్రెసిడెంట్ హస్సన్ షేక్

దేశంలో విద్యా, వైద్యం కేవలం ప్రభుత్వాదినంలోనే ఉండాలనే లక్ష్యముతో పోరాటశీ చేస్తున్న "ఆబాదు పార్టీకి సుప్రిశీ కోర్ట్ ఆర్ .టి.ఈ .చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలలో 25% విద్యార్థులను చేర్చుకోవాలని దీని కోసమే కొన్ని కీలక సూచనలు చేయడం కొంత వరకు పరువా లేదనిపించినప్పటికీ మున్ముందు దేశంలో పూర్తి స్థాయుల్లో ప్రభుత్వాదినశీలోనే విద్యా, వైద్యం కొనసాగించే వరకు "ఆబాదు పార్టీ కృషి చేస్తుందని అద్యక్షుడు హస్సన్ షేక్ తెలిపారు. దేశంలో విద్యా వ్యవస్థ ద్వారా రాజ్యాంగం ఆశించిన 'సౌభ్రాతృత్వం' లక్ష్యాన్ని సాధించే దిశగా సుప్రీంకోర్టు కీలక అడుగు వేయడంలో బాగంగా ఒక విలువలతో కూడిన వ్యాఖ్యానం చేసినది అదేమిటశీటె ఒక రిక్షా కార్మికుడి పిల్లలు మల్టీ మిలియనీర్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిల్లలతో కలిసి ఒకే తరగతి గదిలో చదువుకున్నప్పుడే అసలైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) కింద ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించిన 25% ఉచిత సీట్ల అమలుపై విచారణ చేపట్టడము ఇందుకు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సారథ్యం వహించడశీ మంచి పర్యవ సానం. 'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజమైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ నివేదికను సుప్రీం కోర్ట్ ప్రస్తావించింది సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు వివక్ష లేకుండా విద్యను అభ్యసించే సాధారణ పాఠశాల వ్యవస్థపై గతంలో కొఠారి కమిషన్ ఇచ్చిన నివేదికను కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. పేద పిల్లలు ధనిక వాతావరణంలో ఇమడగలరా? అనే సందేహాలను పక్కన పెట్టాలని, ఉపాధ్యాయులు ఆ పిల్లల నేపథ్యాలను ఒక వనరుగా మార్చుకుని వారి గౌరవాన్ని పెంచాలని సూచించింది. విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 12(1)(సీ) కింద ఉన్న ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి తగిన నియమ నిబంధనలను రూపొందించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. చట్టంలోని సెక్షన్ 38 కింద ఉన్న అధికారాలను ఉపయోగించి, వెనుకబడిన, బలహీన వర్గాల పిల్లల ప్రవేశాలకు సంబంధించి అవసరమైన సబార్డినేట్ చట్టాలను సిద్ధం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.'సమానత్వం, స్వేచ్ఛ అనేవి వ్యక్తిగత హక్కులు కావచ్చు. కానీ, "సౌభ్రాతృత్వం"అనేది సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. ఇది సంస్థాగత ఏర్పాట్ల ద్వారానే సాధ్యమవుతుంది' అని సుప్రీంకోర్టు పేర్కొనడశీ ఆలోచన చేయాల్సిన అంశం అని" ఆబాదు పార్టీ తెలుపుతుంది. ఈ నిబంధనల రూపకల్పన ప్రక్రియ కేవలం ఏకపక్షంగా సాగకూడదని, సంబంధిత విభాగాల భాగస్వామ్యం ఉండాలని కోర్టు సూచించింది. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు, జాతీయ, రాష్ట్ర స్థాయి సలహా మండలితో సమగ్రంగా సంప్రదించి విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేయడం సముచితశీ. ఈ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే దానిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణ గడువును విధించింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జారీ చేసిన లేదా రూపొందించిన



నియమ నిబంధనలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్. సీ.పీ.సీ.ఆర్.ను ఆదేశించింది. ఈ సమాచారాన్ని క్రోడీకరించి మార్చి 31 లోగా ఒక సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ధర్మాసనం స్పష్టం చేయడం హర్షణీయము కాని మిగతా 75% పిల్లల సంగతి ఏమిటి? కేవలం 25% పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ధనిక వర్గాల పిల్లలతో విద్య అందించినశీతమాత్రానా సౌభ్రాతృత్వం అనె లక్ష్యం నెరవేరదు. పూర్తి స్థాయిలో విద్య ప్రభుత్వ ఆధీనశీలో ఉన్నప్పుడు మాత్రమే రాజ్యాంగం ఆశించిన సౌభ్రాతృత్వం అనే లక్ష్యాన్ని చేరుకోగలం అని "ఆబాదు పార్టీ సూచిస్తుందని ఆద్యక్షులు హస్సన్ షేక్ తెలిపారు. ప్రభుత్వాదినంలోనే ఉండాలనే లక్ష్యముతో పోరాటశీ చేస్తున్న "ఆబాదు పార్టీకి సుప్రిశీ కోర్ట్ ఆర్ .టి.ఈ .చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యా సంస్థలలో 25% విద్యార్థులను చేర్చుకోవాలని దీని కోసమే కొన్ని కీలక సూచనలు చేయడం కొంత వరకు పరువా లేదనిపించినప్పటికీ మున్ముందు దేశంలో పూర్తి స్థాయుల్లో ప్రభుత్వాదినశీలోనే విద్యా, వైద్యం కొనసాగించే వరకు "ఆబాదు పార్టీ కృషి చేస్తుందని అద్యక్షుడు హస్సన్ షేక్ తెలిపారు. దేశంలో విద్యా వ్యవస్థ ద్వారా రాజ్యాంగం ఆశించిన 'సౌభ్రాతృత్వం' లక్ష్యాన్ని సాధించే దిశగా సుప్రీంకోర్టు కీలక అడుగు వేయడంలో బాగంగా ఒక విలువలతో కూడిన వ్యాఖ్యానం చేసినది అదేమిటశీటె ఒక రిక్షా కార్మికుడి పిల్లలు మల్టీ మిలియనీర్ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పిల్లలతో కలిసి ఒకే తరగతి గదిలో చదువుకున్నప్పుడే అసలైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) కింద ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించిన 25% ఉచిత సీట్ల అమలుపై విచారణ చేపట్టడము ఇందుకు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సారథ్యం వహించడశీ మంచి పర్యవ సానం. 'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజమైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ నివేదికను సుప్రీం కోర్ట్ ప్రస్తావించింది సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు వివక్ష లేకుండా విద్యను అభ్యసించే సాధారణ పాఠశాల వ్యవస్థపై గతంలో కొఠారి కమిషన్ ఇచ్చిన నివేదికను కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది. పేద పిల్లలు ధనిక వాతావరణంలో ఇమడగలరా? అనే సందేహాలను పక్కన పెట్టాలని, ఉపాధ్యాయులు ఆ పిల్లల నేపథ్యాలను ఒక వనరుగా మార్చుకుని వారి గౌరవాన్ని పెంచాలని సూచించింది. విద్యా హక్కు చట్టం లోని సెక్షన్ 12(1)(సీ) కింద ఉన్న ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి తగిన నియమ నిబంధనలను రూపొందించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. చట్టంలోని సెక్షన్ 38 కింద ఉన్న అధికారాలను ఉపయోగించి, వెనుకబడిన, బలహీన వర్గాల పిల్లల ప్రవేశాలకు సంబంధించి అవసరమైన సబార్డినేట్ చట్టాలను సిద్ధం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. 'సమానత్వం, స్వేచ్ఛ అనేవి వ్యక్తిగత హక్కులు కావచ్చు. కానీ, "సౌభ్రాతృత్వం"అనేది సంబంధాలపై ఆధారపడి ఉంటుంది. ఇది సంస్థాగత ఏర్పాట్ల ద్వారానే సాధ్యమవుతుంది' అని సుప్రీంకోర్టు పేర్కొనడశీ ఆలోచన చేయాల్సిన అంశం అని" ఆబాదు పార్టీ తెలుపుతుంది. ఈ నిబంధనల రూపకల్పన ప్రక్రియ కేవలం ఏకపక్షంగా సాగకూడదని, సంబంధిత విభాగాల భాగస్వామ్యం ఉండాలని కోర్టు సూచించింది. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు, జాతీయ, రాష్ట్ర స్థాయి సలహా మండలితో సమగ్రంగా సంప్రదించి విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేయడం సముచితశీ. ఈ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే దానిపై సుప్రీంకోర్టు పర్యవేక్షణ గడువును విధించింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జారీ చేసిన లేదా రూపొందించిన నియమ నిబంధనలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్. సీ.పీ.సీ.ఆర్.ను ఆదేశించింది. ఈ సమాచారాన్ని క్రోడీకరించి మార్చి 31 లోగా ఒక సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ధర్మాసనం స్పష్టం చేయడం హర్షణీయము కాని మిగతా 75% పిల్లల సంగతి ఏమిటి?

కేవలం 25% పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ధనిక వర్గాల పిల్లలతో విద్య అందించినశీతమాత్రానా సౌభ్రాతృత్వం అనె లక్ష్యం నెరవేరదు. పూర్తి స్థాయిలో విద్య ప్రభుత్వ ఆధీనశీలో ఉన్నప్పుడు మాత్రమే రాజ్యాంగం ఆశించిన సౌభ్రాతృత్వం అనే లక్ష్యాన్ని చేరుకోగలం అని "ఆబాదు పార్టీ సూచిస్తుందని ఆద్యక్షులు హస్సన్ షేక్ తెలిపారు.

# ప్రమాదాల రహిత మహబూబాబాద్ జిల్లాగా తీర్చిదిద్దాలి,

## మహేందర్ రెడ్డి సర్కిల్ ఇనిస్పెక్టర్ మహబూబాబాద్



మహబూబాబాద్.జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్, రవాణా శాఖ సంయుక్త, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్, ల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నిబంధన పై ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, శుక్రవారంసర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు, అందులో భాగంగానే ఈరోజు కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు క్షేమం ఒకటే కాదు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ పక్కాగా పాటిస్తూ ఎదుటి వారికి కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మనము మన కుటుంబం పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై వివరించాలని సూచించారు, ఉద్యోగానికి లేదా ఇతర ప్రయాణాలు చేసే ముందు వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కలెక్టరేట్లో అన్ని విభాగాల శాఖ అధికారులు వారి వారి క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ప్రత్యేక సర్కులర్ జారీ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ,నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ,రోడ్డు భద్రత సింబల్స్ నిషితంగా పరిశీలించి వాహనం నడపాలని, అతివేగంతో ప్రయాణం చేయకూడదని, పాదచారులు రోడ్డు దాటే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు మాట్లాడారు, అనంతరం క్షేమంగా చేరుకోండి... క్షేమంగా జీవించండి... అనే పోస్టర్ను ఆవిష్కరించారు... ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎస్ఐలు అరుణ్ కుమార్, ప్రశాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఏ.రవీందర్, నరేష్ రెడ్డి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని పర్యాటకానికి వెల్లువెత్తిన ప్రజలు. నగేష్






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పారిశ్రామిక ప్రాంతానికి 10 కిలోమీటర్లు దూరంలో ఉన్న కిన్నెరసాని నది అందాలను మరియు జింకల పార్కును, పక్షులను చూడటానికి ప్రజలు వస్తుంటారు. కిన్నెరసాని నదిలో బోట్ షికారు చేస్తూ ఎంజాయ్ చేయటానికి సుదూర ప్రాంతాలనుండి ప్రజలు వస్తున్నారని వారి ద్వారా ఈ రోజు 63,625 రూపాయలు వచ్చాయని, పెద్దలు పిల్లలు కలిపి 1268 మంది వచ్చారని కిన్నెరసాని పర్యవేక్షకుడు నగేష్ తెలియజేసారు.


# ఉపాధ్యాయుడు గుగులోత్ రమేశ్ ఆయన కుటుంబానికి రూ.6 లక్షల చెక్కును అందజేసిన టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ.

టేకులపల్లి జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :టేకులపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గుగులోత్ రమేశ్ ఇటీవల మరణించాడు. ఆయన కుటుంబానికి రూ.6 ల




క్షల చెక్కును టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభకు జిల్లా కుటుంబ సంక్షేమ నిధి సొసైటీ కన్వీనర్ డి.దాసు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని హాజరై మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ సొసైటీ సభ్యులకు రూ.3 కోట్లకు పైగా సంఘీభావ విరాళాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ఆకస్మికంగా చనిపోయినా లేదా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన ప్రభుత్వ సహాయం వెంటనే రాని సందర్భం ఉన్నదన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పీఆర్సీ 2023ను మంచి ఫిట్‌మెంట్‌తో వెంటనే ప్రకటించాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. పదవీ విరమణ చెందిన వారి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీఎస్జిఎల్ఐ, జిఐఎస్ వంటివి గత రెండు సంవత్సరాల కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే జమ చేయాలని కోరారు.నూతన విద్యా విధానం 2020ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలన్నారు. 2010 కి ముందు నియామకమైన వారిని ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని కోరారు. ఈ సంస్మరణ సభలో టేకులపల్లి ఎంఈఓ ఏ.జగన్, రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా అధ్యక్షుడు బి.మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వి.వరలక్ష్మి, ఎం,రాజయ్య, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎఫ్ డబ్ల్యూ ఎస్ జాయింట్ సెక్రెటరీ ఎన్.కృష్ణ, జిల్లా కార్యదర్శులు హాథిరాం, పి.జయరాజు, ఎం.పద్మారాణి, ఎస్ కే పాషా, డి.తావూరియా, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.కిషోర్ సింగ్, టేకులపల్లి మండల బాధ్యులు డి.హరి, టి.లక్ష్మణ్, ఇల్లెందు మండల బాధ్యులు ఈ.రాంబాబు, కె.వెంకటేశ్వర్లు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బి.రామచందర్, జిల్లా సోషల్ మీడియా సభ్యుడు బి.మంగీలాల్, జిల్లా కమిటీ సభ్యులు ఏ.వీరన్న, గుండాల మండల బాధ్యుడు రూప్సింగ్, సభ్యులు భానుప్రియ, గుగులోత్ రమేశ్ పాల్గొన్నారు.

# ఫేక్ లింకులను ఓపెన్ చేసి నష్టపోవద్దు:టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ.




టేకులపల్లి జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : ప్రజలు ఫేక్ లింకులను ఓపెన్ చేసి నష్టపోవద్దని టేకులపల్లి మండల సీఐ బత్తుల సత్యనారాయణ సూచించారు. సి మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని కొన్ని గ్రూపుల్లో ఫేక్ లింకులు హల్చల్ చేస్తున్నాయని స్పష్టం చేశారు. అలాంటి లింకులు ఓపెన్ చేయడం వల్ల బ్యాంకు ఖాతాలలో ఉండే డబ్బు పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఫోన్లు ఐ హ్యాకయి, వ్యక్తిగత సమాచారం హ్యాకర్లకు తెలిసే ప్రమాదం ఉందన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని సి ఐ సూచించారు.

## మంచిర్యాల మున్సిపల్‌లో 60 డివిజన్ల తుది పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల



మంచిర్యాల బ్యూరో, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2025 నిర్వహణలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించిన తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను అధికారులు శుక్రవారం విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి, హైదరాబాద్‌తో పాటు పురపాలక పరిపాలన శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు ఈ జాబితాను రూపొందించి, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. ప్రతి డివిజన్‌కు కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలతో కూడిన ఈ తుది జాబితా ద్వారా ఓటర్లు తమ పోలింగ్ కేంద్రాన్ని సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణను సజావుగా, పారదర్శకంగా చేపట్టేందుకు ఈ చర్య దోహదపడుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ కె. సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బి. సంపత్, టౌన్ క్లీనింగ్ సూపర్వైజర్ బి. శ్యాంసుందర్, మేనేజర్ ఎస్. కరుణాకర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రైమ్ 9



మధిర జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ పనిచేస్తున్నదని సాయి భక్తులు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ క్యాలెండర్ ను సాయి భక్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి వారిదిగా ప్రైమ్ నైన్ 30 లక్షలకు పైగా సబ్ స్క్రైబర్లు తో ప్రేక్షకుల మన్ననలు పొంది నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటిని ప్రసారం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ ప్రారంభించిన అనతి కాలంలోనే అత్యధికమంది వీక్షకుల మన్ననలు పొందిందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## రామంతాపూర్లో దోమల బెడద ఎక్కువైంది

**ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు**

**అధికారులు నివారణ చర్యలు చేపట్టాలి**



మేడిపల్లి, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :రామంతాపూర్లో దోమల బెడద రోజురోజుకీ పెరుగుతున్న కారణంగా ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని గంగపుత్ర సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ నాసు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సరైన పారిశుధ్య చర్యలు లేకపోవడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రివేళ దోమల దాడితో నిద్రలేమి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.పారిశుధ్య లోపాలు, శుద్ధి చర్యల నిర్లక్ష్యం వల్ల దోమలు స్వేచ్ఛగా పెరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కళ్ళుమూసుకుని కూర్చున్నారన్నారు. దోమల వల్ల విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల భయం ప్రజలను వణికిస్తుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే ఫాగింగ్, లార్వా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యమా,ఇప్పటికైనా తక్షణమే దోమల నివారణ చర్యలు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపకపోతే ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ప్రజలతో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# సదర్మాట్ బ్యారేజీతో వేల ఎకరాలకు సాగునీరు..

**...బాసరలో విశ్వవిద్యాలయం.. సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి.**




మంచిర్యాల బ్యూరో, జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :సదర్మాట్ బ్యారేజీ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల్లో సుమారు 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మించిన సదర్మాట్ బ్యారేజీని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన అనంతరం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2016లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును రూ.676.59 కోట్ల వ్యయంతో నిర్మించగా, 1,176 ఎకరాల భూమి సేకరణ జరిగిందన్నారు. కడెం, ఖానాపూర్ మండలాల్లో 12 వేల ఎకరాలు, జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ప్రాంతాల్లో 5 వేల ఎకరాలు కలిపి మొత్తం 18,016 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని చెప్పారు. కడెం, ఖానాపూర్, కోరుట్ల మండలాల్లోని 34 గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. పాత సదర్మాట్ అనికట్, గంగానాలా ఆయకట్టు స్థిరీకరణ కోసం 1.58 టీఎంసీల సామర్థ్యంతో నీటిని వినియోగిస్తామని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్ధే ప్రజాప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, మద్దతు ధరకు ధాన్య కొనుగోళ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. మహిళా సంఘాలకు వెయ్యి బస్సుల యాజమాన్యాన్ని కల్పించామని, హైదరాబాద్‌లో విలువైన భూమిని వారి మార్కెటింగ్‌కు కేటాయించామని చెప్పారు. జిల్లా ప్రజల కోరిక మేరకు బాసర ట్రిపుల్ ఐటీలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంపూర్ణంగా సాగునీరు అందిస్తామని,

చనక కొరాట, సదర్మాట్ ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ భూములు సస్యశ్యామలమవుతాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాకు పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, పాలమూరుతో సమానంగా నిధులు కేటాయించి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జన సైనికులు



కారంపూడి..జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :పట్టణంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లోని వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎస్ఎంకె నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాచర్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బుసా రామాంజనేయులు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తెలగనేని లక్ష్మయ్య జనసేన పార్టీ నాయకులు చలవాది సాయి, నాగేంద్రబాబు,కర్ణ రిషి ,సారధి, కోనేటి వీరస్వామి,రాఘవ, పెనుగొండ మని జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి యువకునికి వైబ్రంట్ ఇండియా సంస్థ వారిచే గౌరవ పురస్కారం

**ఈ నెల 24న గోవాలో గోవా సిఎం చేతుల మీదగా అవార్డు అందుకోనున్న బాలాజి నాయక్**

**బాలాజి నాయక్ ను అభినందిస్తున్న పల్నాడు ప్రజలు**



కారంపూడి..జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :.పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ క్రీడా రంగంలో, విద్య రంగంలో విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ వారికీ అండగా ఉండటమే కాకుండా తనదైన రీతిలో వారికీ శిక్షణ ఇస్తూ సక్సెస్ కు చిరునామా గా నిలుస్తున్న వ్యక్తి కారంపూడి తండా కు చెందిన డాక్టర్ రామావత్. బాలాజీ నాయక్ శిరిగిరిపాడు లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో పనిచేస్తున్న బాలాజీ నాయక్ అన్ని రంగాలలో విజయాలు సాధిస్తూ పతకాల పంటకు చేరువ అవుతున్నారు. మొదటినుంచి బాలాజీ నాయక్ కు క్రీడలు అంటే ఎంతో మక్కువ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ వారికీ శిక్షణ ఇస్తూ పల్నాడు ప్రాంతంలోనే మంచి పేరు సంపాదించుకున్నారు. ఈయన సేవలను గుర్తించిన వైబ్రంట్ ఇండియా సంస్థ వారు బాలాజీ నాయక్ కు గౌరవ పురస్కారం అందించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24వ తేదీ గోవా లో జరిగే సదస్సులో బాలాజీ నాయక్ కు గోవా సిఎం చేతుల మీదగా బెస్ట్ ఎక్సలెన్స్ ఐకానిక్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అవార్డును బాలాజీ నాయక్ అందుకోనున్నారు. అంతేకాకుండా గతంలో బెంగుళూరులో జరిగిన పైథియన్ జాతీయ క్రీడాలలో మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. పిన్న వయస్సులోనే ఈయనకు ఆత్మ రక్షణ స్పోర్ట్స్ లో డాక్టరేట్ రావడం విశేషం విద్యార్థులు క్రీడాకారులు వారి యొక్క లక్ష్యన్ని కోల్పోకూడదు అనేదే బాలాజీ నాయక్ ఆశయంగా చెప్పుకోవచ్చు. పల్నాడు ప్రాంతానికి చెందిన బాలాజీ నాయక్ అనేక రంగాలలో అవార్డులు సాధించి గౌరవపురస్కారం అందుకుంటున్న సందర్భంగా పలువురు బాలాజి నాయక్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## విజయవంతమైన జాతీయ యోగా మహాసభలు



బాపట్ల: జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి :జల్లలమూడి విశ్వ జననీ పరిషత్ ఆవరణలో జాతీయ యోగా మహాసభలు విజయవంతం చేసినందుకు ప్రధానంగా మూడు రోజులపాటు వసతి భోజనాలు సమకూర్చి దేశ నలుమూలల నుండి వచ్చిన యోగ సాధకులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సహకరించినశ్రీ విశ్వ జనని పరిషత్ ట్రెజరర్, జొన్న పట్ల సుబ్రహ్మణ్యం,ట్రస్టీ మేనేజర్ ఒళ్ళు. ప్రేమ్ గారిని ఏపీ స్టేట్ యోగ ప్రధాన కార్యదర్శి యోగా గురువు అల్లాడి రవికుమార్ సంస్థ కో కన్వీనర్ గురజాల శ్రీనివాసరావు కలసి కలసి వారికి జ్ఞాపకం అందజేసి కృతజ్ఞతలు తెలియజేయుట జరిగినది.

## ఘనంగా పతంగుల పండగ




ఆసిఫాబాద్ జిల్లా జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పండగను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక హెూలీట్రినిటీ ఉన్నత పాఠశాలలో సంక్రాతి పండగను పురస్కరించుకొని చిన్నారులచే పతంగుల పండగను నిర్వహించారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షాకార్యదర్శులు మరియాల ఉదయబాబు, శ్రీనివాస్ లు కలిసి100 మంది చిన్నారులకు పంతంగులు, దారం రీళ్ళు అందజేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు ఏకిరాల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వాసవి ఆలయ కమిటి అధ్యక్షుడు రావుల శంకర్, క్లబ్ కోశాధికారి శ్రీధర్, మాజీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్, వేణుగోపాల్, సభ్యులు రవీందర్, ప్రశాంత్, కృపాల్, జగదీష్, నితిన్, శ్రీనివాస్,నీలేష్, అమూల్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో జనసేన అభ్యర్ధిని గెలిపించండి మంథీని సంపత్ కుమార్



ఆసిఫాబాద్ జనవరి 16 నిర్భయవార్త ప్రతినిధి : రాబోయే మున్సిపల్ ఎన్నికలలో జనసేన పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి కో ఆర్గనైజేషన్ కమిటీ ఇన్చార్జ్ మంథీని సంపత్ కుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అడక్ కమిటీ సభ్యులు మరియాల వినీత్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు జనసేన పార్టీలోకి చేరుతున్న సందర్భంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శ్రీకాంత్, ప్రేమ్ సాగర్, రాహుల్, తిరుపతి, నవీ న్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా సిత్రం

## పండుగ రోజు



• పట్టు చీరలో మాళవిక

ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత చాలామంది హీరోయిన్స్ తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాలో బిజీగా మారిపోతున్నారు. ఏదైనా పండుగ వచ్చిందంటే చాలు మరింత సాంప్రదాయంగా ముస్తాబయి.. అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా పండుగ పూట సాంప్రదాయంగా ముస్తాబయి అందరి హృదయాలను దోచుకుంటోంది ప్రభాస్ బ్యూటీ మాళవిక మోహనన్. తొలిసారి తెలుగులో ది రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మారుతీ దర్శకత్వంలో ప్రభాస్ కెరియర్ లోనే తొలి హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన ఈ సినిమా జనవరి 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. కపోతే ఈరోజు సంక్రాంతి పండు గ కావడంతో పండుగను పురస్కరించుకొని మరింత అందంగా తయారయింది మాళవిక మోహనన్. సాంప్రదాయంగా పింక్ కలర్ పట్టుచీర కట్టుకున్న ఈమె.. చేతిలో తామర పువ్వును పట్టుకొని ఫోటోలకు ఫోజులిచ్చింది. కళ్ళతో మైమరిపిస్తూ మాయ చేస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంది. ప్రస్తుతం మాళవిక షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఈమె అందానికి ఫిదా అవుతూ అలాగే ఈమెకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు అభిమానులు.

## హాట్ హాట్‌గా రకుల్



ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ సినిమా షూటింగ్ లతో బిజీగా ఉన్నప్పటికీ.. మరోవైపు అభిమానులకు చేరువ అవ్వడానికి నిత్యం ఫోటోషూట్ తో ఆకట్టుకుంటున్నారు. అందులో భాగంగానే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ! బ్లాక్ కలర్ లెహంగా ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్ లో సిల్వర్ కలర్ హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఒక కోట్ ధరించి.. తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. ముఖ్యంగా గార్జియస్ లుక్ లో అదిరిపోయే స్టిల్స్ ఇచ్చి మరింత అందంగా కనిపిస్తోంది ఈ ముద్దుగుమ్మ. తన మెడను ప్రత్యేకంగా డిజైన్ చేసిన జువెలరీ తో ఫుల్ ఫిల్ చేసుకుంది. ఇక మత్తెక్కించే కళ్ళతో.. మరింత అందంగా ముస్తాబయింది. తాజాగా ఓవర్ లోడెడ్ గ్లామర్ డోస్ తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది . అదిరిపోయే ఫోజులు ఇవ్వడంతో ఆ ఫోజులకే ఫిదా అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే రకుల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

## సాయి పల్లవి తొలి హిందీ చిత్రం

'ఏక్ దిన్' ఫస్ట్ లుక్ అదుర్స్



సహజ నటనకు చిరునామాగా నిలిచిన సాయిపల్లవి, అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ ప్రేమకథా చిత్రానికి సంబంధించిన కొత్త పోస్టర్ తాజాగా విడుదలై.. ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. జునైద్ ఖాన్, సాయిపల్లవిలు మంచు వర్షంలో ఐస్‌క్రీమ్ ఆస్వాదిస్తూ.. నడుస్తున్న ఫొటోను చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకుంది. 'వన్ లవ్, వన్ ఛాన్స్' అనే ట్యాగ్‌లైన్‌తో పోస్టర్ అద్భుతంగా ఉంది. ఏక్ దిన్ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా కథను స్నేహా దేశాయ్, స్పందన్ మిశ్రా కలిసి రచించారు. జీవిత గందరగోళంలో ప్రేమ ఎలా దారి కనుగొంటుందనే కాన్సెప్ట్‌తో ఏక్ దిన్ ఒక సున్నితమైన లవ్ స్టోరీగా రూపొందుతున్నట్లు పోస్టర్ చూస్తేనే అర్థమవుతోంది. సాయిపల్లవి సహజమైన అభినయం, జునైద్ ఖాన్ సింపుల్ లుక్ సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని మన్సూర్ ఖాన్, ఆమిర్ ఖాన్, అపర్ణా పురోహిత్ నిర్మిస్తున్నారు. సంగీతాన్ని రామ్ సంపత్ అందిస్తుండగా.. పాటల లిరిక్స్‌ను ఇర్షాద్ కమిల్ రాశారు. ఏక్ దిన్ సినిమా మే 1న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ శుక్రవారం (జనవరి 16) విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

## పంచెకట్టు,ఆపై మీస కట్టు

సంక్రాంతి రోజున రౌడీ హీరో

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రౌడీ హీరోగా భారీ పాపులర్ కి సొంతం చేసుకున్న విజయ్ దేవరకొండ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా సంక్రాంతి సెలబ్రేషన్స్ ను తన కుటుంబంతో కలిసి జరుపుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకోవడంతో అందులో చాలా ట్రెడిషనల్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నారు విజయ్ దేవరకొండ. ముఖ్యంగా పంచె కట్టుకొని సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన విజయ్ దేవరకొండ.. మీసాలు మెలేస్తూ ఆకట్టుకున్నారు. ఇక తాజాగా ఆయన షేర్ చేసిన ఫోటోలలో సాంప్రదాయ దుస్తుల్లో మెలేసిన మీసాలు.. కళ్లద్దాలతో సరికొత్త లుక్ లో కనిపిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి సంబరాలను విలేజ్లో జరుపుకుందామని తన తల్లికి ప్రామిస్ చేశానని కూడా తెలిపారు విజయ్ దేవరకొండ. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి లేడీ అభిమానులు తెగ ఫిదా అవుతున్నారు.



## ముక్కెర మెరుపులో మెగా డాటర్



మెగా డాటర్ నిహారిక.. ఇటీవల నిర్మాతగా మారి కమిటీ కుర్రోళ్ళు అనే చిత్రం తీసి నిర్మాతగా మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం మరోవైపు సంగీత్ శోభన్ తో కలిసి మరో చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే ఇంకొక వైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా మారి అభిమానులను అలరిస్తోంది. ఈసారి ఈ సంక్రాంతి పండుగకు మరింత సాంప్రదాయంగా ముస్తాబయి ఫోటోలు షేర్ చేసింది నిహారిక..

రెడ్ అండ్ వైట్ కాంబినేషన్ లో లెహంగా ధరించిన ఈమె.. జుట్టును ఫ్రీగా వదిలేసి మెడను చౌకర్తో అలంకరించింది. అలాగే చెవులకు పెద్ద జుంకాలు పెట్టుకొని మరింత అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ లెహంగాలో తన అందంతో అభిమానులను మరోసారి మెస్మరైజ్ చేసింది నిహారిక. ఇకపోతే ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూనే కింద క్యాప్షన్ లో.."గమనించే లోగా.. గమనించే రాగాన... ఏదో వీణ లోన మోగేనా" అంటూ తన మనసులోని మాటలను కవిత్వం రూపంలో షేర్ చేసింది. ఇక ప్రస్తుతం నిహారిక షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197